# జనరంజకంగా 'ప్రజా నాయకుడు ప్రకాశం'



కళాభారతిలో జరిగిన 'ప్రకాశం' నాటకంలో ఒక దృశ్యం

విశాఖపట్నం, అక్టోబరు 22 (ప్రభాతవార్త-కల్చరల్): "ప్రజానాయకుడు ప్రకాశం"నాటకం ప్రేక్షక రంజకంగా సాగింది. 1884, ప్రకాశం బాల్యం నుండి 1956 ప్రకాశం అంతిమ ప్రస్థానం వరకూ రూపొందించిన 15 దృశ్యాలు ఆద్యంతం ప్రేక్షక కరతాళధ్వనులు ప్రశంసలతో జరగడం విశేషం. 60 మంది నటీనటుల సాంకేతిక నిపుణులను ఒక తాటి మీదికి తెచ్చి, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితగాధను నాటకంగా మలచి మెప్పించిన రచయిత, దర్శకుడు మొదలి నాగభూషణ శర్మ ధన్యులు. భావితరాలకు నాటి జీవన విధానం, వారి మధ్య ప్రేమ, ఆప్యాయత, అనురాగం, గురుశిష్యుల అన్యోన్యత వారిఆత్మబంధుత్వం, దృశ్యపరికల్పన ద్వారా ఆవిష్కరించిన తీరు అమోఘం. నాటకంలో ప్రకాశం తల్లి (సుబ్బమ్మ) పాత్ర రంగస్థలంపై అగుపించినపుడు ఆమె వాచికాభినయాలకు ప్రతిక్షణం కురిపించిన ప్రేక్షక ప్రశంసలు బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి కనబరిచిన ప్రతిభకు నిదర్శనం. ప్రకాశం పంతులుగా చాట్లశ్రీరాములు అభినయం తన్మయత్వం కలిగించింది. ముఖ్యంగా కళాభారతి ప్రేక్షకాగారం కిటకిట లాడడం విశేషం. రెండున్నర గంటలసేపు ప్రేక్షకుల్ని ఏకాగ్రతతో కూర్చొనేలా చేయడంలో నాటక సమర్పకులు హైదరాబాదుకు చెందిన రసరంజని వారు కృతకృత్యులయ్యారు. ఇటువంటి నాటకాన్ని ఆదివారం సాయంత్రం కళాభారతి లో ఏర్పాటుచేసిన విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ, విశాఖ సిటీ పోలీస్ కల్చరల్ అకాడమీ వారు అభినందనీయులు. ప్రకాశం వంటి మహామనుషులు చిరంజీవులు అని చెప్పేందుకు ఆఖరి గట్టంలో ప్రకాశం మరణాన్ని చూపకుండా సైక్లొరిమా ఎఫెక్ట్ ద్వారా మేఘాలలో ప్రకాశం నడిచి వెళ్లినట్టు చూపడం దర్శక సృజనాత్మకతకు అద్దం పట్టింది. ఇద్దరు కథకులు మాటలద్వారా చారిత్రక ఘట్టాలను వివరిస్తూ,ఆ ఘట్టాలను ప్రదర్శిస్తూ నాటకం సాగింది. ఇందులో కథకులుగ మొదిలి నాగభూషణ శర్మ, జి.వి.సుబ్రహ్మణ్య లు ప్రకాశం(1)గా ఆర్.హేమమానస,(2)గా న మింటి జగ్గారావు, ఇమ్మానేని హనుమంతరా నాయుడుగా దుగ్గిరాల సోమేశ్వరరావు, ల మ్మగా బి.హెచ్.కళ్యాణి, తెన్నేటి విశ్వనాధం వి.ఎస్.ప్రకాశరావు, పట్టాభిగా జి.బి.రామక శాస్త్రి, ప్రభృతులు నటించారు. లైటింగ్‌తో పుత్తుసరి, నాగుబాబు, మేకప్‌తో అంజిబా హరిశ్చంద్రలు, సెట్స్ డిజైన్, నిర్వహణలు మెళ్ల రామమూర్తి, సురభి రామచంద్ర స్టేజ్ మేనేజర్‌గా హనుమంతరావు, అసి డైరెక్టర్‌గా బి.పి.ప్రసాద్‌లు చక్కని సహ అందించి నాటకం రక్తికట్టేందుకు తోడ్ప నాటకానంతరం ప్రముఖ స్వాతంత్ర్య యోధులు తిలక్,కె.ఎస్.శాస్త్రి లను రస తరఫున నగర పోలీస్ కమిషనర్ ఎ. సత్కరించారు.